07-03-2024 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - ముళ్ళ అడవిని అంతం చేసి పుష్పాలతోటగా తయారుచేయడము తండ్రి కర్తవ్యము, దీని ద్వారానే నంబర్ వన్ ఫ్యామిలీ ప్లానింగ్ జరుగుతుంది"

ప్రశ్న:- ఫ్యామిలీ ప్లానింగ్ యొక్క ఫస్ట్ క్లాస్ శాస్త్రము ఏది మరియు ఎలా?

జవాబు:- గీత ఫ్యామిలీ ప్లానింగ్ యొక్క ఫస్ట్ క్లాస్ శాస్త్రము ఎందుకంటే గీత ద్వారానే తండ్రి అనేక అధర్మాలను వినాశనము చేసి ఏక ధర్మ స్థాపనను చేసారు. గీతలోనే - కామము మహాశత్రువు అన్న భగవంతుని మహావాక్యాలు ఉన్నాయి. ఎప్పుడైతే కామమనే శత్రువుపై విజయాన్ని పొందుతారో అప్పుడు ఫ్యామిలీ ప్లానింగ్ స్వతహాగా జరుగుతుంది. ఇది ఒక్క తండ్రి పని మాత్రమే, మానవమాత్రులెవ్వరిదీ కాదు.

ఓం శాంతి. శివ భగవానువాచ. తండ్రి కూర్చొని ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తారు, ఈ ప్రపంచాన్ని అయితే అసురీ ప్రపంచము అని తప్పకుండా అంటారు. కొత్త ప్రపంచాన్ని దైవీ ప్రపంచము అని అంటారు. దైవీ ప్రపంచములో మనుష్యులు చాలా కొద్దిమందే ఉంటారు. ఇప్పుడు ఈ రహస్యాన్ని కూడా ఎవరికైనా అర్థం చేయించాలి. ఫ్యామిలీ ప్లానింగ్ మినిస్టర్లు ఎవరైతే ఉంటారో, వారికి అర్థం చేయించాలి. వారికి చెప్పండి - గీతలో చెప్పినదాని అనుసారంగా ఫ్యామిలీ ప్లానింగ్ యొక్క డ్యూటీ అయితే ఒక్క తండ్రిదే. గీతనైతే అందరూ అంగీకరిస్తారు. గీత ఫ్యామిలీ ప్లానింగ్ యొక్క శాస్త్రము. గీత ద్వారానే తండ్రి కొత్త ప్రపంచ స్థాపనను చేస్తారు. డ్రామాలో ఆటోమెటిక్ గా వారి పాత్రగా ఈ విధంగా నిశ్చయించబడి ఉంది. తండ్రే వచ్చి ఆది సనాతన దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తారు అనగా పవిత్రమైన నేషనాలిటీని (జాతీయతను) స్థాపన చేస్తారు. మిమ్మల్ని మీరు దేవీ-దేవతా ధర్మానికి చెందినవారనే చెప్పుకుంటారు. గీతలో భగవంతుడు స్పష్టంగా తెలియజేసారు - నేను ఏక ధర్మ స్థాపనను చేయడానికి, మిగిలిన అనేక ధర్మాల వినాశనం చేయడానికి వస్తాను. దీని ద్వారా నంబర్ వన్ ఫ్యామిలీ ప్లానింగ్ జరుగుతుంది. మొత్తం సృష్టిపై జయజయకారాలు జరుగుతాయి మరియు ఒక్క ఆది సనాతన ధర్మము యొక్క స్థాపన జరుగుతుంది. ఇప్పుడు ఎంతోమంది మనుష్యులు ఉన్న కారణముగా ఎంతో చెత్త ఉంది. అక్కడి జంతువులు, పక్షులు మొదలైనవన్నీ ఫస్ట్ క్లాస్ గా ఉంటాయి, వాటిని చూడడంతోనే మనసు సంతోషిస్తుంది, భయపడాల్సిన విషయమేదీ ఉండదు. తండ్రి కూర్చొని అర్థం చేయిస్తున్నారు - మీరు నన్ను పిలిచిందే, వచ్చి ఫ్యామిలీ ప్లానింగ్ చేయండి అనగా పతిత కుటుంబాలను తిరిగి తీసుకువెళ్ళండి, పావన కుటుంబాలను స్థాపన చేయండి అని. బాబా, మీరు వచ్చి పతిత ప్రపంచాన్ని అంతం చేసి కొత్త పావన ప్రపంచాన్ని తయారుచేయండి అని మీరందరూ అనేవారు. ఇది తండ్రి ప్లానింగే. చూడడంతోనే మనసు సంతోషిస్తుంది. లక్ష్మీ-నారాయణులను చూసినప్పుడు మీ మనసు సంతోషిస్తుంది కదా. అక్కడైతే యథా రాజా రాణి తథా ప్రజ అందరూ ఫస్ట్ క్లాస్ గా ఉంటారు. ఈ ఫ్యామిలీ ప్లానింగ్ యొక్క యుక్తి డ్రామాలో నిశ్చయించబడి ఉంది. పిల్లలైన మీరు అర్థం చేయించాలి - పారలౌకిక తండ్రి సత్యయుగ ప్లానింగ్ ను ఫస్ట్ క్లాస్ గా చేస్తారు, ముళ్ళ అడవిని సమాప్తం చేసేస్తారు. ఈ ప్రపంచమంతటికీ నిప్పు అంటుకుంటుంది. ఈ పని అయితే తండ్రిదే. మీరేమీ చేయలేరు. ఈ విషయములో ఎవరెంత కష్టపడినా కానీ ఎవ్వరూ సఫలతను పొందరు. తండ్రి చెప్తున్నారు - ఏ కామ వికారమునైతే మీరు మీ మిత్రునిగా భావిస్తున్నారో, అది చాలా పెద్ద శత్రువు. అనేకమంది ఈ వికారానికి మిత్రులుగా అయిపోతారు. మీరు దీనిపై విజయాన్ని పొందండి అని తండ్రి చట్టాన్ని జారీ చేస్తారు. కామము మహాశత్రువు అని తండ్రి చెప్తున్నారు అని మీరు అర్థం చేయించండి. పాపం వారికి ఫ్యామిలీ ప్లానింగ్ ఎలా జరుగుతూ ఉంది అన్నది తెలియనే తెలియదు. దీనిని కల్పకల్పమూ డ్రామానుసారంగా తండ్రే చేస్తారు. ఇది మళ్ళీ జరిగేదే ఉంది. సత్యయుగములో చాలా కొద్దిమంది మనుష్యులు ఉంటారు, ఇందులో చింతించాల్సిన విషయమేదీ లేదు. తండ్రి ప్రాక్టికల్ గా ఈ పని చేస్తున్నారు. వాళ్ళు ఈ విషయములో ఎంత కష్టపడుతూ ఉంటారు. ఎడ్యుకేషన్ మినిస్టర్ కు కూడా అర్థం చేయించండి. ఈ సమయములోని క్యారెక్టర్లు ఎంత అశుద్ధంగా ఉన్నాయి. దేవతల క్యారెక్టర్లు ఎంత బాగుండేవి. మీరు వినిపించేటప్పుడు నిశ్చింతగా వినిపించండి. వారికి ఇలా చెప్పండి - ఇదేమీ మినిస్టర్లు అయిన మీ పని కాదు, ఇది ఉన్నతోన్నతమైన తండ్రి పని. ఆ దేవతల రాజ్యంలో ఒకే ధర్మము, ఒకే రాజ్యము, ఒకే భాష ఉండేది. ఎంత కొద్దిమంది మనుష్యులు ఉండేవారు. కానీ ఈ విధముగా యుక్తిగా చెప్పడం చాలా కొద్దిమందికే వస్తుంది. ఆ ఆత్మిక శక్తి, ఆత్మిక నషా ఉండదు. వారికి ఈ లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని చూపించాలి. ఈ ఫ్యామిలీ ప్లానింగ్ ను తండ్రే చేసారు, ఇప్పుడు మళ్ళీ చేస్తున్నారు. వీరి రాజ్య స్థాపన జరుగుతుంది.

బాబా చెప్పారు - ఈ లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని ఎప్పుడూ ముందు పెట్టండి మరియు లైట్లు మొదలైనవి బాగా పెట్టండి. ప్రభాతయాత్రలో ఈ ట్రాన్స్ లైట్ చిత్రము ఉండాలి, దానిని అందరూ బాగా స్పష్టంగా చూడగలగాలి. మీరు ఇలా చెప్పండి -మేము ఈ ఫ్యామిలీ ప్లానింగ్ ను చేస్తున్నాము. యథా రాజా రాణి తథా ప్రజా. దైవీ వంశావళి యొక్క స్థాపన జరుగుతోంది. మిగిలినవారంతా వినాశనమైపోతారు. ఓ పతిత పావనా రండి, మమ్మల్ని పావనంగా చేయండి అని మీరు అంటారు కూడా. మరి ఆ విధముగా తండ్రే తయారుచేయగలరు. ఒక్క దేవీ-దేవతా ధర్మమే పావనంగా ఉంటుంది. మిగిలినవన్నీ అంతమైపోతాయి. శివబాబా చేతిలోనే ఈ ప్లానింగ్ ఉంది అని చెప్పండి. సత్యయుగ స్థాపనకు ఈ ప్లానింగ్ జరుగుతుంది. అక్కడ ఉన్నదే దేవతా వంశావళి, శూద్రులు ఉండరు. ఇది చాలా గొప్ప ఫస్ట్ క్లాస్ ప్లానింగ్. మిగిలిన ధర్మాలన్నీ సమాప్తమైపోతాయి. తండ్రి యొక్క ఈ ప్లానింగ్ ను మీరు వచ్చి అర్థం చేసుకోండి. మీరు చెప్పే ఈ మాటను విని వారు మీపై ఎంతగానో బలిహారమవుతారు. ఈ మినిస్టర్లు మొదలైనవారు నిర్వికారీ ప్లానింగ్ ను ఎలా చేయగలరు. తండ్రి ఉన్నతోన్నతుడైన భగవంతుడు, వారు ఈ ప్లానింగ్ ను చేయడానికే వస్తారు. మిగిలిన అనేక ధర్మాలను సమాప్తం చేస్తారు. ఇది అనంతమైన తండ్రి చేతిలోనే ఉంది. వారు పాత వస్తువులను కొత్తగా తయారుచేస్తారు. తండ్రి కొత్త ప్రపంచాన్ని స్థాపన చేసి పాతదానిని వినాశనం చేస్తారు. ఇది డ్రామాలో నిశ్చితమై ఉంది. వారికి ఇలా అర్థం చేయించాలి - సోదరీ-సోదరులారా, ఈ సృష్టి చక్రం యొక్క ఆదిమధ్యాంతాల గురించి మీకు తెలియదు, దీని గురించి తండ్రి తెలియజేస్తారు. సత్యయుగ ఆదిలో ఇంతమంది మనుష్యులు ఉండరు, అలాగే ఫ్యామిలీ ప్లానింగ్ మొదలైన విషయాల గురించి మాట్లాడరు. మొదట మీరు వచ్చి సృష్టి ఆదిమధ్యాంతాల గురించి అర్థం చేసుకోండి. సద్గతిదాత ఒక్క తండ్రి మాత్రమే. సద్గతి అనగా సత్యయుగీ మనుష్యులు. మొట్టమొదట ఈ దేవీ-దేవతలు చాలా కొద్దిమందే ఉండేవారు. ఫస్ట్ క్లాస్ ధర్మముగా ఉండేది. బాబా పుష్పాల యొక్క ఫస్ట్ క్లాస్ ప్లానింగ్ ను చేస్తారు. కామము మహాశత్రువు. ఈ రోజుల్లోనైతే దీని కొరకు ప్రాణాలను కూడా ఇచ్చేస్తారు. ఎవరికైనా ఎవరి పట్లనైనా మనసు కలిగితే, ఒకవేళ తల్లిదండ్రులు వివాహం చేయించకపోతే ఇక ఇంట్లోనే అలజడి సృష్టిస్తారు. ఇది అశుద్ధమైన ప్రపంచము. అందరూ ఒకరికొకరు ముళ్ళు గుచ్చుకుంటూ ఉంటారు. సత్యయుగములోనైతే పుష్పాల వర్షం కురుస్తుంది. ఈ-ఈ విధముగా విచార సాగర మంథనము చేయండి. బాబా సూచనలు ఇస్తూ ఉంటారు. మీరు వాటిని రిఫైన్ చేయండి. చిత్రాలు కూడా రకరకాలవి తయారుచేస్తారు. డ్రామానుసారంగా ఏదైతే జరుగుతుందో అది సరైనదే. ఎవరికైనా అర్థం చేయించడం కూడా చాలా సహజము. అందరి అటెన్షన్ ను తండ్రి వైపుకు ఆకర్షింపజేయాలి. ఇది తండ్రి పనే. ఇప్పుడు తండ్రి పైన కూర్చుని అయితే ఈ పని చేయరు. వారు అంటారు, ఎప్పుడెప్పుడైతే ధర్మగ్లాని జరుగుతుందో, అసురీ రాజ్యం ఉంటుందో, అప్పుడు నేను వచ్చి వీటన్నింటినీ అంతం చేసి దైవీ రాజ్యాన్ని స్థాపన చేస్తాను. మనుష్యులు అజ్ఞాన నిద్రలో నిదురించి ఉన్నారు. ఇవన్నీ వినాశనమైపోతాయి. ఎవరైతే నిర్వికారులుగా అవుతారో, వారి కుటుంబాలే వచ్చి రాజ్యం చేస్తారు. బ్రహ్మా ద్వారా స్థాపన అన్న గాయనము కూడా ఉంది, దేని స్థాపన? ఈ కుటుంబం యొక్క స్థాపన. ఈ ప్లానింగ్ జరుగుతోంది. బ్రహ్మాకుమార-కుమారీలు పవిత్రముగా అవుతారు కావున వారి కొరకు తప్పకుండా పవిత్రమైన కొత్త ప్రపంచము కావాలి. ఈ పురుషోత్తమ సంగమయుగము చాలా చిన్నది. ఇంత కొద్ది సమయములో ఎంత మంచి ప్లానింగ్ చేస్తారు. తండ్రి అందరి లెక్కాచారాలను సమాప్తం చేయించి తమ ఇంటికి తీసుకువెళ్తారు. ఈ చెత్తనంతటినీ అక్కడకు తీసుకువెళ్ళరు. ఛీ-ఛీ ఆత్మలు వెళ్ళలేవు, అందుకే తండ్రి వచ్చి పుష్పాల వలె తయారుచేసి తీసుకువెళ్తారు. ఇటువంటి విషయాలపై విచార సాగర మంథనము చేయండి. మీరు రియలైజ్ అవుతూ ఉంటారు. తండ్రి అంటారు - నేను ఏక ధర్మ స్థాపనను చేయించేందుకు మీ చేత రిహార్సల్ చేయిస్తున్నాను. ఈ ఫ్యామిలీ ప్లానింగ్ ను ఎవరు చేసారు? తండ్రి అంటారు - నేను కల్పక్రితము వలె నా కార్యాన్ని చేస్తున్నాను. పతిత కుటుంబాలను మార్చి పావన కుటుంబాలను స్థాపన చేయండి అనే పిలుస్తారు. ఈ సమయములో అందరూ పతితులుగా ఉన్నారు. వివాహాలకు లక్షలు ఖర్చు చేస్తారు. ఎంత ఆర్భాటంగా జరుపుతారు, పావనుల నుండి మరింత పతితులుగా అయిపోతారు.

పిల్లలైన మీరు ఇప్పుడు ఈ ఈశ్వరీయ వ్యాపారమును చేయాలి. అందరికీ అర్థం చేయించాలి. అందరూ అసురీ నిద్రలో నిదురిస్తున్నారు, వారిని మేల్కొలపాలి. సుందరముగా తయారై ఇతరులను కూడా తయారుచేయాలి, అప్పుడు వారికి తండ్రి ప్రేమ కూడా లభిస్తుంది. సేవయే చేయకపోతే ఏమి లభిస్తుంది? ఎవరైనా చక్రవర్తిగా అవుతున్నారంటే తప్పకుండా ఏవో మంచి కర్మలు చేసి ఉంటారు. ఇది ఎవ్వరైనా అర్థం చేసుకోగలరు. వీరు రాజు-రాణిగా, మేము దాస-దాసీలుగా ఉన్నాము అంటే తప్పకుండా ముందు జన్మలో అటువంటి కర్మలు చేసారని అర్థము. చెడు కర్మలు చేయడం వలన చెడు జన్మ లభిస్తుంది. కర్మల గతి నడుస్తూనే ఉంటుంది. ఇప్పుడు తండ్రి మీకు మంచి కర్మలను చేయడం నేర్పిస్తారు. గత జన్మల కర్మల అనుసారంగానే ఈ విధముగా అయ్యాము అని అక్కడ కూడా తప్పకుండా భావిస్తారు, కానీ ఏ కర్మలు చేసాము అన్నది వారికి తెలియదు. కర్మల గురించి తలచుకుంటూ ఉంటారు. ఎవరు ఎంత మంచి కర్మలు

చేస్తారో, అంతటి ఉన్నత పదవిని పొందుతారు. ఉన్నత కర్మల ద్వారానే ఉన్నతముగా అవుతారు. మంచి కర్మలు చేయకపోతే ఊడ్చే పని చేస్తారు, తల వంచి సేవ చేస్తారు. కర్మల ఫలము అని అయితే అంటారు కదా. కర్మల థియరీ నడుస్తూ ఉంటుంది. శ్రీమతము ద్వారా మంచి కర్మలు జరుగుతాయి. చక్రవర్తి ఎక్కడ, దాస-దాసీలు ఎక్కడ. తండ్రి అంటారు - ఇప్పుడు తండ్రిని ఫాలో చేయండి, నా శ్రీమతముపై నడిచినట్లయితే ఉన్నత పదవిని పొందుతారు. తండ్రి సాక్షాత్కారమును కూడా చేయిస్తారు. ఈ మమ్మా, బాబా, పిల్లలూ ఎంత ఉన్నతులుగా అవుతారు. ఇవి కూడా కర్మలే కదా. చాలామంది పిల్లలు కర్మలను గురించి అర్థం చేసుకోరు. చివరిలో అందరికీ సాక్షాత్కారమవుతుంది. బాగా చదువుకుంటే నవాబులుగా అవుతారు, ఆటపాటల్లోనే ఉంటే పాడవుతారు. ఆ చదువులో కూడా ఇలా జరుగుతుంది. భగవానువాచ, ఈ సమయములో మొత్తం ప్రపంచమంతా కామచితిపై కాలిపోయి ఉంది. స్త్రీని చూడడంతో అవస్థ పాడవుతుంది అని అంటారు. అక్కడ ఈ విధంగా అవస్థ పాడవదు. తండ్రి అంటారు, అసలు నామ-రూపాలను చూడనే చూడకండి, మీరు సోదరులను చూడండి. ఇది చాలా ఉన్నతమైన గమ్యము, ఇక్కడ విశ్వాధిపతులుగా అవ్వాలి. ఈ లక్ష్మీ-నారాయణులు విశ్వాధిపతులుగా ఎలా అయ్యారు? అన్నది ఎప్పుడూ ఎవరి బుద్ధిలోనూ ఉండదు. తండ్రి అంటున్నారు, నేను మిమ్మల్ని స్వర్గాధిపతులుగా తయారుచేస్తాను. ఈ లక్ష్మీ-నారాయణులు సర్వగుణ సంపన్నులుగా ఉండేవారు. ఈ రోజుల్లో మీరు కొత్త రక్తము (యువత) అని ఎవరినైతే భావిస్తున్నారో, వారు ఏం చేస్తూ ఉంటారు? గాంధీజీ ఏమైనా ఇది నేర్పించి వెళ్ళారా? రామ రాజ్యాన్ని తయారుచేసే యుక్తి కూడా కావాలి. ఇది ఒక్క తండ్రి పనే. తండ్రి సదా పావనుడు. మీరు మళ్ళీ 21 జన్మలు పావనముగా ఉండి, మళ్ళీ 63 జన్మలు పతితముగా అయిపోతారు. అర్థం చేయించడములో అంత నషా ఉండాలి. తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తూ ఉంటారు, పిల్లలూ, పావనంగా అవ్వండి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మీ అవస్థను సదా ఏకరసముగా మరియు స్థిరముగా తయారుచేసుకునేందుకు ఎవరి నామ-రూపాలనూ చూడకూడదు. సోదరులనే చూడండి, దృష్టిని పావనంగా తయారుచేసుకోండి. అర్థం చేయించడంలో ఆత్మిక శక్తిని, ఆత్మిక నషాను ధారణ చేయండి.

2. తండ్రి ప్రేమను పొందేందుకు తండ్రి సమానమైన వ్యాపారాన్ని చేపట్టాలి, ఎవరైతే అసురీ నిద్రలో నిదురిస్తున్నారో వారిని మేల్కొలపాలి. సుందరముగా తయారై ఇతరులను తయారుచేయాలి.

వరదానము:- మీ సరళ స్వభావము మరియు శుభ భావము ద్వారా భోళానాథుడైన తండ్రి ప్రేమను అనుభవము చేసే ఆకర్షణమూర్త భవ

భోళానాథుడైన తండ్రికి అందరికంటే ప్రియమైనవారు భోళా పిల్లలు. భోళా అనగా సదా సరళ స్వభావము, శుభ భావము మరియు స్వచ్ఛతా సంపన్నమైనవారు, వారు మనసు మరియు కర్మ, ఈ రెండింటిలోనూ సత్యత మరియు స్వచ్ఛత కలవారు, ఇటువంటి పిల్లలు ఆకర్షణామూర్తులై తండ్రిని కూడా తమవైపుకు ఆకర్షితము చేస్తారు. భోళానాథుడైన తండ్రి సరళ స్వభావము కల ఇటువంటి భోళా పిల్లల యొక్క గుణాల మాలను స్మరణ చేస్తారు. భగవంతునికి భోళాతనము ప్రియమనిపిస్తుంది. పిల్లలైన మీరు మీ భోళాతనముతోనే భగవంతుడిని ఆకర్షించి, వారిని తమవారిగా చేసుకున్నారు.

స్లోగన్:- మీ ముఖము మరియు నడవడిక ద్వారా గుణాలు మరియు శక్తుల కానుకను పంచటమే శుభ భావన, శుభ కామన.